




యుటిఎఫ్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

నెల్లూరు : యుటిఎఫ్ స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. నవకోటేశ్వరరావు,యుటిఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి, మాజీ కార్యదర్శి కె.వరదామయ్యలు పోటీలను ప్రారంభించారు. సామాజిక స్పృహ కలిగిన ఉపాధ్యాయ సంఘంగా యుటిఎఫ్ వ్యవహరి స్తుందన్నారు.అందులో భాగంగానే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంకో సం పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు. ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించడం, ఆరోగ్య విషయాలల్లో సైతం యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం శ్రద్ధ చూపిస్తుందన్నారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వివి.శేషులు, జివి చలపతి శర్మ, క్రీడా పోటీల నిర్వహణ కమిటీ అధ్యక్షులు ఎం.సి అచ్చయ్య, ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను యుటిఎఫ్ మాజీ ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి ప్రారంభించారు.



జాబ్ మేళాలో 900 మందికి ఉద్యోగాలు

750 మంది పేర్లు పరిశీలన - మూడు నెలలకు ఒకసారి మేళా : వేమిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు నిర్వహించిన భారీ జాబ్ మేళాకు కోవూరు నియోజకవర్గంతోపాటు, జిల్లా వ్యాపితంగా భారీగా నిరుద్యోగ యువత తరలొచ్చింది. శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైన జాబ్ మేళా సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. ఇందులో 900 మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయి. ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, వేమిరెడ్డి కోటిరెడ్డి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. జాబ్ మేళాలో టెక్ మహేంద్ర కంపెనీ 350 మందిని రిక్రూట్ చేసుకుంది. శ్రీసిటీలోని హీరో మోటార్స్‌లో 326 మంది ఎంపికయ్యారు. షార్ట్ లిస్ట్‌లో ఉన్న మరో 750 మందికి రెండు మూడు రోజులలో ఆఫర్ లెటర్స్ రానున్నాయన్నాయని ఎంఎల్‌ఎ తెలిపారు. ఎంపికైన కోవూరు యువత కోసం విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి జాబ్ మేళాలు నిరంతరం నిర్వహిస్తామన్నారు.కార్యక్రమంలో వాలంటీర్లుగా సేవలందించిన కోవూరు టిడిపి, జనసేన, బిజెపి నాయకులకు జాబ్ మేళాకు హాజరైన వివిధ విభాగాలకు చెందిన 38 కంపెనీల ప్రతినిధులకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కృష్ణ చైతన్య, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, అనిల్ రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణ రెడ్డి, జనసేన నాయకులు గుడి హరి కుమార్ రెడ్డి పాల్గొన్నారు.


నియామక పత్రాలు అందజేస్తున్న ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

సీతారాం ఏచూరికి నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి పార్థివదేహానికి జిల్లాకు చెందిన పలువురు నివాళి అర్పించారు. డాక్టర్ రావు చంద్రారెడ్డి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేశ్వరరావు, సీనియర్ వైద్యులు డాక్టర్ అజయ్ కుమార్ శనివారం ఢిల్లీ వెళ్లారు. తెలుగు ఎకెజి భవన్ వెళ్లి ఆయన చిత్రపటానికి నమస్కరించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఉదయం పార్టీ కార్యాలయం వద్ద ఉన్న పార్థివదేహానికి నివాళి అర్పించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, పూర్వపు కార్యదర్శి పి. మధు ఢిల్లీలోని ఎకెజి భవన్ వద్ద ఉండిన సీతారాం ఏచూరి పార్థివదేహానికి నివాళి అర్పించారు.

వలేటివారిపాలెం :మండలంలోని పోలినేనిపాలెం గ్రామంలో సిపిఎం అఖిల భారత ప్రధాన సీతారాం ఏచూరిగారి సంస్మరణ సభ జరిగింది. ఏచూరి చిత్రపటానికి సిపిఎం మండల కార్యదర్శి మాదాల రమణయ్య పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సభ లో సిపిఎం వలేటివారిపాలెం మండల ఇన్‌ఛార్జి జివిబి కుమార్ పాల్గొని మాట్లాడారు. కెవిపిఎస్ జిల్లా నాయకులు గుండ్ల తోటి మాధవ మూర్తిమాట్లాడారు. వలేటి వారిపాలెం శాఖ కార్యదర్శి మాదాల రమణయ్య, పోకూరు శాఖ కార్యదర్శి దువ్వూరి జాన్, తో పాటు గ్రామస్తులు మానికొండ రమణయ్య, దేగా మాలకొండయ్య, దేవరాల నరసింహారావు, శీను, వీరభద్రుని వెంకట నరసింహం ఉన్నారు.

నెల్లూరు : సీతారాం ఏచూరి మరణం దేశానికి, వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటని సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య అన్నారు. శనివారం రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణంలోని ఆటో స్టాండ్, ఏసి కూరగాయల మార్కెట్ సమీపంలోని ఆటో స్టాండ్ , విఆర్‌సి సెంటర్ సమీపంలోని ఆటో స్టాండ్ వద్ద సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళి అర్పించారు.సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, సిపిఎం రూరల్ కార్యదర్శివర్గ సభ్యులు కిన్నెర కుమార్, ఆటో యూనియన్ రూరల్ అధ్యక్ష కార్యదర్శులు కె సామ్సన్, ఎం .సుధాకర్ మాట్లాడారు. ఆర్‌టిసి బస్టాండ్ ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వెంకీ ,సుధాకర్ లు లవన్, జనార్దన్, కుమార్ లు, ఏసీ కూరగాయల మార్కెట్ ఆటో స్టాండ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ కె రఫిూల్, రమణయ్య లు, విఆర్‌సి ఆటో స్టాండ్ ఆటో యూనియన్ నాయకులు కే .పెంచలయ్య, ప్రదీప్, ప్రసాద్ ,జయకృష్ణ ,సుధాకర్ , గొల్లపాలెం సిపిఎం శాఖ కార్యదర్శి సిహెచ్. శ్రీనివాసులు ఉన్నారు.

రామకోటయ్యనగర్‌లో స్థానిక 31 వ డివిజన్ రామకోటయ్య నగర్ సిపిఎం పార్టీ కార్యాలయం నందు సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతిని పురస్కరించుకొని నివాళి అర్పించారు. సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య, రూరల్ కమిటీ సభ్యులు బి నాగేశ్వర్ రెడ్డి ,రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కొండ ప్రసాద్ ,రూరల్ కమిటీ సభ్యులు ఎం సుధాకర్, శాఖ కార్యదర్శులు ఎస్కే రహీం , ఎం ముత్యాల్ , కష్ణమూర్తి , సీనా రెడ్డి , ఎస్.కె మున్వర్ , సుబ్ర హ్మణ్యం, మలి ్లకార్జున, సిఐటియు, డివైఎఫ్ఐ నేతలుపాల్గొన్నారు.

11వ డివిజన్‌పరిధిలో :స్థానిక11వ డివిజన్ నందు స్థానిక సిపిఎం , ఐద్వా, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర్ కమిటీ సభ్యులు పి సూర్యనారాయణ, స్థానిక శాఖ కార్యదర్శి టీ నారాయణ,మహిళ కార్యదర్శి ఆదిలక్ష్మి,ఐద్వా నాయకురాలు టీ శివకుమారి, నాయకులు ఆవుల పెంచలయ్య, గువ్వల శ్రీనివాసులు, మాదాల శ్రీమ న్నారా యణ,రామిశెట్టి శ్రీని వాసులు,కెవి. సుబ్బారావు,కర్తం బాబు రెడ్డి, అన్నం పెంచలయ్య, శేషయ్య వెంకటేశ్వర్లు,పి.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

5వ డివిజన్‌లో :స్థానిక 5వ డివిజన్ నందు స్థానిక సిపిఎం , ఐద్వా, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సిఐటియు నగర కార్యదర్శి జి. నాగేశ్వరరావు,స్థానిక శాఖ కార్యదర్శి చెంగయ్య, ఏ. నాగయ్య, రాంబాబు, బి. నరసింహ,తదితరులు పాల్గొన్నారు.


ఢిల్లీలోని ఎకెజి భవన్ వద్ద సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న డాక్టర్ రాజేశ్వరరావు, డాక్టర్ అజయ్‌కుమార్


5వ డివిజన్‌లో..


11వ డివిజన్‌లో..


30 డివిజన్‌లో..


31వ డివిజన్‌లో..


ఎసి మార్కెట్ సెంటర్‌లో..


ఆర్‌టిసి బస్టాండ్ సెంటర్


విఆర్‌సి సెంటర్‌లో..

పోలీసు కస్టడీలోకి మేయర్ భర్త జయవర్ధన్

ప్రజాశక్తి-నెల్లూరు

ఫోర్జరీ కేసులో నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న నగర మేయర్ భర్త పొట్లూరు జయవర్ధన్ ను దర్గామిట్ట పోలీసులు శనివారం మధ్యాహ్నం కస్టడీలోకి తీసుకున్నారు. జిల్లా సెంట్రల్ జైలు వద్దకు ఎస్కార్ట్ వాహనంతో వచ్చిన జిల్లా పోలీసులు చేరుకున్నారు. అదే సమయానికి జాతీయ మహిళా కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని జైళ్లల్లో మహిళా ఖైదీలకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించే క్రమంలో సెంట్రల్ జైలు వద్దకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా చైర్పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి చేరుకోవడంతో తీవ్ర ఉత్కంఠత నెలకొన్నది.కార్పొరేషన్‌లో ఐఎఎస్ అధికారి సంతకాన్ని పోర్జరీ చేసి, టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి కోట్లాది రూపాయలు అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయన్న ఆరోపణలు ఎదుర్కొంటూ, ప్రధాన నిందితుడిగా పేర్కొంటున్న పొట్లూరి జయవర్ధన్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాల నుంచి ముందస్తు బెయిల్ కోసం విశ్వ ప్రయత్నాలు చేసి విఫలం కావడంతో చివరకు కోర్టులో జయవర్ధన్ లొంగిపోయారు. కోర్టులో లొంగిపోవడంతో 14 రోజుల పాటు రిమాండ్ విధిస్తూ తీర్పునిచ్చారు. దీంతో ఈ కేసు విచారణ నిమిత్తం పోలీసు కస్టడీలోకి పొట్లూరి జయవర్ధన్‌ను తీసుకోవాలని కోర్టును అభ్యర్థించారు. ఈ నేపథ్యంలో కోర్టు ఉత్తర్వుల మేరకు జయవర్ధన్‌ను దర్గమిట్ట పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

ఎంఎల్‌ఎ 'ఇంటూరి' ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి -వలేటివారిపాలెం :మండల కేంద్రంలోని వలేటివారిపాలెం వడ్డెరపాలెంలోని రామాలయంలో కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వలేటి వారిపాలెం వచ్చిన ఎంఎల్‌ఎకు స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. వడ్డెర కాలనీ గ్రామస్తుల ఆధ్వర్యంలో రాములవారి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వడ్డెర పాలెంలో కోలాహలం నెలకొంది. కళ్యాణ మహోత్సవం అనంతరం ఎంఎల్‌ఎ ఇంటూరి స్థానిక నాయకులను పేరు పేరునా పలకరించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎంఎల్‌ఎ మాట్లాడుతూ వడ్డెర పాలెం కాలనీవాసులు ఎలాంటి అవసరం ఉన్నా నేరుగా తనను తనను సంప్రదిం చాలని సూచించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, మాజీ అధ్యక్షులు పరిటాల భాస్కరరావు, వడ్డెరపాలెం నాయకులు బత్తుల సుబ్బారావు, వలేటి మధుసూదనరావు, సొసైటీ మాజీ ప్రెసిడెంట్ వలేటి నరసింహం, కాకుమాని మాల్యాద్రి, మన్నం మాధవరావు, ఇర్ల లక్ష్మీనారాయణ, చెంచయ్య పాల్గొన్నారు.



ఆకట్టుకున్న సైన్స్ ప్రదర్శనలు

ప్రజాశక్తి -నెల్లూరు :నెల్లూరు నగరంలోని ప్రముఖ విద్యా సంస్థ ఓవెల్ సైన్సు ఇగ్నాస్‌లో 2024- 25 సంవత్సరానికి గానూ ఓవెల్ సైన్సు ఇగ్నాస్ (ది సైన్స్ ఎక్స్ పో ఆఫ్ విజె సి)ను శనివారం నిర్వహించారు. ఇందులో "టెక్నాలజీ ఫర్ హుయాన్ వెల్ఫేర్ అన్న థీమ్ ను రెనేవబుల్ ఎనర్జీ " అనే సబ్ థీమ్ ను ఎంచుకొని విద్యార్థులం దరికీ శాస్త్ర సాంకేతిక రంగంలో నిపుణు లుగా తయారు చేయాలన్న ఆశయంతో ఈ సైన్స్ ఇగ్నాస్‌ను ప్రారంభించారు. కళాశాల డిఎమ్‌డి, ప్రిన్సిపాల్ అయినా రంగిశెట్టి వేణు, పి.ఇ.ఒఆర్. ప్రమీల జ్యోతి ప్రజ్వలతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ఫిజిక్స్, కెమిస్ట్రీ,బయా లజీకి సంబంధించిన 101 నమూనాలను విద్యార్థులు ప్రదర్శిం చారు. అవి చూపరులను ఆకట్టుకున్నాయి. ముఖ్యఅతిథిగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.బాలు విచ్చేసి కార్యక్రమాన్ని సందర్శించి విద్యార్థులను ప్రోత్సహిస్తూ తగిన సూచనలు చేశారు. ఓవెల్ విద్యా సంస్థల జి.ఎం. మహదేవన్, డిజి ఎమ్స్, ఎంపిసి టీం లీడర్ సుధీర్ బాబు బై.పి.సీ. టీం లీడర్ పెద్దన్న ఎ. జి మ్. గంగాధర్ పాల్గొన్నారు.



క్షతగాత్రులకు ఎంఎల్‌ఎ పరామర్శ

ప్రజాశక్తి - వలేటివారిపాలెం :మండలంలోని బడేవారిపాలెం తూర్పు వైపున జాతీయ రహదారిపై మలుపు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. శింగరాయకొండ మండలం శానంపూడి నుంచి వలేటివారిపాలెం మండలం శాఖవరం వైపు వెళుతున్న ఆటో, మొగిలిచర్ల నుంచి కందుకూరు వైపు వస్తున్న స్కూటీని ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి.. అదే సమయంలో వలేటివారిపాలెం వైపు వెళుతున్న కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుమహిళలను పరామర్శించి ధైర్యం చెప్పారు. వారిని దగ్గరుండి అంబులెన్స్ లో ఎక్కించి కందుకూరు ఏరియా వైద్యశాలకు పంపించారు.

సౌత్ ఆములూరులో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :వినాయచవితి వేడుకల్లో అపశతి చోటు చేసుకుంది. బాణాసంచా నిప్పురవ్వలుపడి టిడిపి నాయకుని ఇల్లు అగ్నికి అహుతైంది. ఈ ఘటనలో సుమారు కోటి రూపాయల నష్టం వాటిల్లింది. అగ్ని ప్రమాదం సమాచా రం తెలుసుకున్న మాజీ మంత్రి, సర్వేపల్లి నియోజవర్గ సోమి రెడ్డి చంద్రమోహన్ రెడ్డి పరిశీలించారు. మండలంలోని సౌత్ అములూరు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ చావా కోటయ్య నాయుడు ఇల్లు అగ్ని ప్మాదంలో పూర్తిగా దగ్ధం అ య్యింది. శనివారం వేకువ జామున వినాయక చవితి వేడుకలను పురస్కరించుకు ని బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా దాని ప్పురవ్వలు కోటయ్య నాయుడు ఇంటిపై పడ్డాయి. అ యితే ఈ విషయాన్ని ఎవరూ గమనించక పోవడంతో ఇల్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది. ఈ ప్రమాదంలో ఇంటితో పాటుగా దాదాపు 30 లక్షల విలువ గలిగిన బంగారు ఆరణాలు, విలువైన డాక్యు మెంట్లు, రొయ్యల మేతకు కట్టవ లసిన పన్నెండు లక్షల 50 వేల నగదు, పూర్తిగా కాలిపోయినట్లు బాధితుడు కోటయ్య నాయు డు వాపోయారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చం ద్రమోహన్ రెడ్డి పరామర్శించారు. ఇల్లు కాలిపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సోమిరెడ్డి తో పాటు రాష్ట్ర టిడిపి కార్యదర్శి బొమ్మి సురేంద్ర, వెంకయ్య నాయుడు, మల్లికార్జున్ నాయుడు ఉన్నారు.



నెల్లూరు సెంట్రల్ జైల్లో పరిశీలన

ప్రజాశక్తి-వెంకటాచలం : మండలంలోని నక్కల కాలనీ వద్ద ఉన్న సెంట్రల్ జైలును ఏపీ మహిళ కమిషన్ చైర్ పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి అకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆమె కేంద్ర కారాగారాన్ని పరిశీలించి మహిళా ఖైదీల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జైలు అధికారులు మహిళ ఖైదీలకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలను చైర్‌పర్సన్‌కు వివరించారు. అనంతరం మహిళ చైర్ పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి మాట్లడారు. జైల్లో తాము పరిశీలించిన అంశాలపై మహిళా కమిషన్‌కు నివేదికలు అందజేస్తున్నామని తెలిపారు.నెల్లూరు సెంట్రల్ జైలులో అన్ని సౌకర్యాలు చాలా బాగున్నాయని, ఖైదీలందరూ జైలులో పరివర్తన చెంది సమాజంలో సత్ప్రవర్తనతో జీవించాలని కోరారు.

వరద బాధితులకు రూ. 2.25 లక్షల విరాళం

ప్రజాశక్తి-కందుకూరు

విజయవాడ వరద బాధితులకు సహాయం అందించేందుకు కందుకూరు డివిజన్ టీచర్స్ గ్రూప్ ముందుకొచ్చింది. గ్రూప్ సభ్యులైన పలువురు ప్రభుత్వ ఉపాధ్యాయులు కలిసి 2.25 లక్షల రూపాయల విరాళాన్ని..కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి శనివారం చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరద బాధితుల కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ఎంతోమంది విరాళాలు ఇస్తున్నారని అన్నారు. వరద బాధితులు త్వరగా కోలుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో శ్రమిస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా విరాళం అందజేసిన వారికి ఎమ్మెల్యే నాగేశ్వరరావు కతజ్ఞతలు తెలియజేశారు. ఉపాధ్యాయులు తల్లపనేని శ్రీనివాసరావు,దామా కొండపనాయుడు, యేలూరి చినబ్రహ్మయ్య, అబ్రిబోయిన వెంకటేశ్వర్లు, గొర్రెపాటి మధు, మందలపు రమేష్, పొన్నగంటి భాస్కర్, వై. మహాల్యారావు, నల్లూరి ప్రసాదు, వలేటి రవి, ఉన్నం వెంకటరావు, బండి సుబ్బారావు ,బీనీడి వెంకట్రావు ,వడ్లమూడి కోటేశ్వరరావు, ముతకని హనుమంతరావు ,ఇంటూరి శ్రీను, పాలకీర్తి వెంకయ్య, మురకొండ సుధాకర్ , నడిపినేని వెంకటరావు , అత్తోట రమేష్ , కరేటి వెంకటేశ్వర్లు , దివి కోటేశ్వరరావు, తోట శ్రీనివాసులు నాదెండ్ల కష్ణ ,తొట్టెంపూడి సుబ్బారావు , తొట్టెంపూడి రామచంద్రరావు,పిడిలు శ్రీను, రవీంద్ర , పీవీ రమేష్ బాబు , రాచపూడి శంకర్ , దామా వెంకటేశ్వర్లు (హెల్త్ డిపార్ట్మెంట్)తదితరులు పాల్గొని నిధి సేకరణలో క్రియాశీలకంగా వ్యవహరించినారు.విరాళాలు అందించిన దాతలు అందరికీ పేరు, పేరునా మరొక్కసారి హదయపూర్వక ధన్యవాదములు



అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక చికిత్స కీలకం

ప్రజాశక్తి-నెల్లూరు

అత్యవసర పరిస్థితుల్లో రోగులు ప్రాణాలు కాపాడేందుకు ప్రాథమిక చికిత్సలు ఎంతో దోహదపడతాయని ప్రముఖ పల్మనాలజిస్టు డాక్టరు కె. కళ్యాణి అన్నారు. ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవం (వరల్డ్ ఫస్ట్ ఎయిడ్ డే) ను పురస్కరించుకొని కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం, ముత్తుకూరు బస్టాండ్ వద్ద, శ్రీవత్స చెస్ట్ క్లినిక్ నందు ప్రథమ చికిత్స అన్న అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కె.కళ్యాణి మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి సకాలంలో ప్రాథమిక చికిత్సలు నిర్వహించడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని, అంటువంటి అంశంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, ప్రమాదం జరిగినప్పుడు బాధితులకు అందజేసే చిన్న సాయంతో వారినిండు జీవితాలను నిలబెట్టుకోవచ్చని తెలిపారు. డాక్టరు కె. చిరంజీవి మాట్లాడుతూ తీవ్ర అస్వస్థతకు గురైన వారిని గుర్తించి వారికి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం దగ్గర్లోని వైద్యశాలకు పంపించినట్లయితే వారి ప్రాణాలు కాపాడుకోవచ్చునన్నారు. అనంతరం డాక్టర్. కళ్యాణి, డాక్టర్. చిరంజీవిలను ఘనంగా సన్మానించారు. పీ.హెచ్.పీ గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, ఉప్పలపాటి రామదాసు, జి. పెంచలయ్య, బి. శంకర్రావు పాల్గొన్నారు.


సన్మానిస్తున్న దృశ్యం

జగన్‌కు వరదలపై అవగాహన లేదు..

సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డికి వరదలపై ఎలాంటి అవగాహన లేదని, అందుకే ఏది పడితే అది మాట్లాడుతున్నారని సర్వేపల్లి ఎంఎల్‌ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. శనివారం ఆపార్టీ జిల్లా కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏలేరు రిజర్వా యర్‌కు ఎవరూ ఊహించని వరద నీరొచ్చిం దన్నారు. ప్రజల ప్రాణ నష్టం జరగకుండా కాపాడటంలో కూటమి ప్రభుత్వం విజయవంతమై యిందన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో నేటి కంటే తక్కువ వరద వస్తే కాకినాడ వరకు మునిగిందనే విషయం మరిచిపోయి మాట్లాడుత ఎన్నారన్నారు. మాన్ మెడ్ మిస్టేక్ అంటున్న జగన్ నిజమే చెప్పారన్నారు. ఆ రోజు రాష్ట్రంలో జరిగింది పూర్తిగా జగన్ మాన్ మెడ్ మిస్టేక్ అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రివర్స్ టెండర్ పేరుతో ఏలేరు ఆధునికీకరణ పనులు జరగకుండా చేసి విపత్తుకు కారణం అయ్యారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డికి క్యూసెక్కులు, టిఎంసి, ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో అంటే కూడా తెలియదన్నారు. అలాంటి నాయకులు మాట్లాడే మాటలకు అర్థం ఉండదన్నారు. రాష్ట్రంలో జగన్ పాలనలో ఇరిగేషన్, వ్యవసాయ శాఖలు మూలన పడేశారన్నారు. రికార్డ్ డ్యాన్స్ చేసుకునే వాళ్లను మంత్రులను చేసిన జగన్ వలనే రాష్ట్రానికి వరద ముప్పు వచ్చిందన్నారు. పబ్జీ ఆడుకుంటు ప్యాలెస్‌లో కూర్చొనే జగన్ కు కామన్ సెన్స్ లేదన్నారు.


సోమిరెడ్డిచంద్రమోహన్‌రెడ్డి

'పసుపులేటి'కి అవార్డు

ప్రజాశక్తి-కందుకూరు :ఆంధ్రప్రదేశ్ ఎంఎడ్ ప్రోస్పెర్టీ అసోసియేషన్ ద్వారా కందుకూరు కు చెందిన పసుపులేటి పాపారావు "రాష్ట్ర ఉత్తమ ఎడ్యుకేటర్" అవార్డ్ అందుకున్నారు. విజయవాడలోని వైవి. రావు సిద్దార్థ బిఎడ్ కళాశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పరీక్షల సంచాలకులు డి. దేవానందరెడ్డి, ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విద్యా విభాగం డీన్ ప్రొఫెసర్ టి. స్వరూపరాణి చేతుల మీదుగా పాపారావు అవార్డును అందుకున్నారు. పలువురు డాక్టర్ పసుపులేటి పాపారావును అభినందించారు.

రూ.10 నాణేం తీసుకోవడం లేదని ఆగ్రహం

ప్రజాశక్తి-గుడ్లూరు :రూ.10 నాణ్యం చెల్లుబాటులో ఉందని వినియోగదారులు పది రూపాయల కాయన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌బిఐ ఆదేశాలు జారీ చేసి నా గుడ్లూరు లో ఉన్న ఇండియన్ పెట్రోల్ బంకు వారు రూ.10 నాణ్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో తీసుకోమని తెలియజేయడంతో పెట్రోలు ఇనియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక మార్కెట్లో బ్యాంకుల్లో పది రూపాయల నాణ్యం చలామణిలో ఉన్న గుడ్లూరు లోని ఇండియన్ పెట్రోలు బంకు వారు తీసుకోకపోవడంతో వివాదం చెల రేగింది. దీంతో కొందరు పెట్రోలు వినియోగదారులు వాహన చోదకులు పది రూపాయల నాణ్యం తీసుకోవాలని పట్టుబట్టడంతో వినియోగదారులు పెట్రోలు వ్యాపారుల మధ్య శనివారం వాదోపవాదాలు జరిగాయి. దీంతో వినియోగదారులు కొందరు పోలీసులకి ఫిర్యాదు చేయాలని నిర్ణయించారు.

'మాలకొండ' ఆదాయం రూ. 11.74 లక్షలు

వలేటివారిపాలెం : అయ్యవారి పల్లి పంచాయతీ పరిధిలోని మాలకొండలో వెలసి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారికి శనివారం భక్తుల నుంచి వివిధ రూపాల ద్వారా రూ 1174616 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి కేబి శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ అర్చకులు గౌరి శంకర్, నసింహ చార్యులు స్వామివారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పోలీసుల తీరుపై విమర్శలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :రెండు రోజుల కిందట జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో పోలీసులు అనుసరిం చిన వైఖరి తీవ్ర విమర్శలకు దారితీసింది. బాధితులకు న్యాయం చేయాల్సిన పోలీసులు అందుకు భిన్నంగా ప్రమాదానికి కారకుడైన నిందితునికి అనుకూలంగా వ్యవహరించిన తీరు బాధితులను నివ్వెరపరుస్తోంది. మండలంలోని నరుకూరు గ్రామానికి చెందిన విద్యార్థులు నాసిన వంశీ, శివ ప్రసాద్‌లు వి నాయక నిమజ్జనం చేసేందుకు ఈ నెల 12న బైక్‌పై కాటేపల్లి సముద్ర తీరం బయల్దేరారు. మార్గమధ్యలో నక్కవారిపాలెం సమీపంలో ఎదురుగా వస్తున్న ఎపి 39 ఎంవి 5055 కారు అతివేగంగా వచ్చి వంశీ, శివ ప్రసాద్‌లు నడుపుతున్న బైక్‌ను బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వంశీ, శివ ప్రసాద్‌లు తీవ్ర గాయాలపాలయ్యారు. చికిత్స కోసం వీరిని చింతారెడ్డిపాలెం నారాయణ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వంశీ, శివ ప్రసాద్‌లు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదఘటన స్థలికి చే రుకున్న పోలీసులు ప్రమాదానికి కారణమైన కారును స్వాధీనం చేసుకు ని స్టేషన్‌కు తరలించారు.ప్రమాదంపై ఎటువంటి దర్యాప్తు గానీ, కేసు గానీ నమోదు చేయకుండానే నిందితుడిని కారుతో సహా వెంటనే వదిలి పెట్టడం గమనార్హం. ప్రమాదంలో నిందితునిపై పోలీసులు కేసు నమోదు చేయకుండానే కారుతో సహా విడిచి పెట్టినట్లు తెలుసుకొని శనివారం న్యాయం కోసం స్టేషన్ కు వచ్చిన బాధితుల కుటుంబ సభ్యులు విస్మయానికి గురయ్యారు. ప్రమాద బాధితులకు న్యాయం జరగకపోతే ఆందోళన చేపడతామని సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య, సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజాలు హెచ్చరించారు.

కుందుకూరులో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-కందురూరు :కందుకూరు మున్సిపల్ కమిషనర్ కె అనూష శనివారం పట్టణంలో పారిశుధ్య పనులు పర్య వేక్షించారు. పడమటవడ్డె పాలెం, పోతురాజుమిట్ట, ఏకలవ్య నగర్, కోటకట్ట ఏరియా లలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమణారెడ్డి ద్వారా పారిశుధ్య సిబ్బందితో మురుగు కాలవలు శుభ్రం చేయించారు. చెత్త పోగులు ట్రాక్టర్ల ద్వారా తీయించి దోమల లార్వా నిర్మూలన మందును కాలవలలో స్ప్రే చేయించారు.



ఎంఎల్‌ఎ 'ఇంటూరి' పరామర్శ

ప్రజాశక్తి -కందుకూరు : టిడిపి సీనియర్ నాయకులు,ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు తల్లి చల్లా లక్ష్మమ్మ శుక్రవారం మరణించగా విషయం తెలుసుకున్న కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వర రావు కందుకూరు మండలం ఓగూరు గ్రామంలోని వారి నివాసంలో వాళ్ల కుటుంబ సభ్యులుకు సానుభూతి తెలిపారు. వారితో టిడిపి నాయకులు నార్నె రోశయ్య ,అల్లం వెంకటేశ్వర్లు ,గుర్రం మాల్యాద్రి ,గుళ్ళ సుధాకర్ ,గుళ్ళ శ్రీను, తిరుపతి స్వామి ఉన్నారు ఉన్నారు



'టిఆర్ఆర్' విద్యార్థుల క్షేత్ర పర్యటన

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు కందుకూరు పట్టణంలోని కోర్టు కాంప్లెక్స్ లో జరిగిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని క్షేత్ర పర్యటనలో భాగంగా శనివారం సందర్శించారు. ఏదైనా కేసులో ఇరు పార్టీల వారు ఉపశమనం పొందేందుకు జాతీయ న్యాయ సేవలు విభాగం తీసుకొచ్చిన ప్రత్యామ్నాయ కేసుల పరిష్కారాల ప్రక్రియే ఈ లోక్ అదాలత్. జాతీయ స్థాయిలో సంవత్సరానికి నాలుగు సార్లు నిర్వహించే లోక్ అదాలత్ అనేది కక్షిదారుల తమ కేసులను పరిష్కరించుకోవడానికి ఒక సువర్ణ అవకాశం. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని కేసుల సరళి, కోర్టు ప్రొసీడింగ్స్, కేసుల రాజీ పద్ధతి, ఉచిత న్యాయ సహాయం మరియు న్యాయవ్యవస్థ పనితీరుని నిశితంగా పరిశీలించారు. ఈ సందర్శనతమ అవగాహనను పెంచిందని, న్యాయవ్యవస్థలోకి తమను భాగం అయ్యేలా చేయడానికి అవకాశం కల్పించిందని కార్యక్రమానంతరం విద్యార్థులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు కోటపాటి నరేష్ రాజా, కళాశాల ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి.రాజ్ గోపాల్ బాబు పాల్గొని విద్యార్థులకు మార్గ నిర్దేశం చేసి, విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలను చూసేందుకు అనుమతి ఇచ్చిన లోక్ అదాలత్ చైర్మన్, సివిల్ జడ్జ్ జె. శోభా రాణికి కతజ్ఞతలు తెలియజేశారు.



నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు ఇవే..

కందుకూరు :కందుకూరు ఎంఆర్‌ఒ ఆఫీస్ ఫీడర్‌లో లైన్ కు తగిలే చెట్లు కొమ్మలు తొలగించుటకు ఈనెల 15 ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఎఇ నరశింహం తెలిపారు. ఆ ఫీడర్ పరిధిలోని సంతోష్ నగర్, మక్కా మసీదు ఏరియా, ఎమ్మార్వో ఆఫీస్ ఏరియా, బూడిద పాలెం లోని కొంత భాగము, ఓల్డ్ బ్యాంక్ బజార్, కోట కట్ట వీధి, వెంకటనారాయణ బజార్ , పెద్ద బజారులో విద్యుత్ ఉండదన్నారు.

ఆదర్శప్రాయుడు సీతారాం ఏచూరి


ఇందుకూరుపేటలో..

ప్రజాశక్తి-ఇందుకూరుపేట
సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆదర్శప్రాయుడు అని సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఇందుకూరుపేటలో సీతారాం ఏచూరి మృతిపై సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టివివి ప్రసాద్ మాట్లాడుతూ సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటుగా ఆయన పేర్కొన్నారు. పేదల పక్షపాతి ప్రజా సమస్యలపై పోరాడే గొప్ప ఉద్యమకారుడు ఏచూరి సీతారాం అని అన్నారు. విద్యార్థి నాయకుడిగా మొదలైన ఆయన ప్రస్థానం ఎంతో మందికి ఆయన ఆదర్శంగా ఎదిగారన్నారు. ఏచూరి మృతి దేశానికే తీరని లోటుగా ఆయన పేర్కొన్నారు. అలాంటి నాయుకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, సిఐటియు మండల అధ్యక్షులు ఎస్‌కె చాన్‌బాషా, తిక్కావరపు ప్రభాకర్ రెడ్డి, వెన్ను వేణు, వెంకయ్య, ఆటో యూనియన్ సభ్యులు మనోహర్, దయాసాగర్, తదితరులు పాల్గొన్నారు.


మర్రిపాడులో..

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక సిపిఎం కార్యాలయంలో సిఐటియు మండల కార్యదర్శి రత్నయ్య అధ్యక్షతన సీతారాం ఏచూరి సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య పాల్గొని మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణం పార్టీకి తీరని లోటన్నారు. ఆయన జీవితం ప్రజా పోరాటాలకే అంకితమైందన్నారు. 1974లో ఎస్ఎఫ్ఐలో చేరి అంచలంచెలుగా ఎదిగారని, కేంద్ర కమిటీ సభ్యునిగా, పోలిట్ బ్యూరో సభ్యునిగా, రాజ్యసభ సభ్యునిగా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్‌డి రహంతుల్లా, సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు రత్నయ్య, గుండుబోయిన శ్రీనివాసులు, ఐద్వా నాయకురాలు శ్యామ లమ్మ, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు లక్ష్మి, మోహన్‌రాజు, బొల్లాపల్లి సుధాకర్, మునగాల సూర్యనారాయణ, అహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.


అనంతసాగరంలో..

ప్రజాశక్తి-అనంతసాగరం : మండల కేంద్రంలో సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభ నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు మంగల పుల్లయ్య పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అన్వర్‌భాషా, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కావలి : సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం పార్టీకి తీరని లోటు అని నాయకులు పేర్కొన్నారు. కావలి పట్టణ సిపిఎం ఆధ్వర్యంలో శనివారం సీతారాం ఏచూరి సంతాప సభను స్థానిక వి.శివరామ సుబ్బయ్య భవనంలో వక్తలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామ్ ఏచూరి చిత్ర పటానికి సిపిఎం నాయకులు పి.పెంచల య్య, ఎస్ వెంకయ్య, టి.సుబ్బరామ శర్మ, పి తిరుపాలు, చేవూరి వెంకటేశ్వర్లు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ సభ్యులు, సానుభూతిపరులు ఏచూరికి పుష్పాలు సమర్పించి, విప్లవ జోహార్లు అందజేశారు. 2 నిముషాలపాటు మౌనం పాటించారు. అనంతరం సిపిఎం కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ మార్క్సిస్టు పార్టీ గొప్ప నాయకుడిని కోల్పోయిందని, ఏచూరి మరణం దేశానికి పీడిత ప్రజానీకానికి తీరని లోటన్నారు. అనంతరం సిపిఎం నాయకులు ఎస్ వెంకయ్య, టి సుబ్బరామ శర్మ, పి తిరుపాలు, చేవూరి వెంకటేశ్వర్లు, ఎం.రాజేంద్ర ప్రసంగించారు. కార్యక్రమంలో వై.కృష్ణ మోహన్, మేడ వెంకటేశ్వర్లు, కే జాన్, మాధవ, కే చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.


కావలిలో..



ప్రజాశక్తి - దగదర్తి : సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం పార్టీకి లోటు అని నాయకులు పేర్కొన్నారు. దగదర్తిలో సిపిఎం నాయకులు శనివారం ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు.

అత్యవసర వైద్య సేవలే అందిస్తాం..

ప్రజాశక్తి-ఉదయగిరి


డాక్టర్ శివకల్పన

మండల పరిధిలోని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అత్యవసర వైద్య సేవలు మాత్రమే అందిస్తాం అని వైద్యురాలు ఎం.శివ కల్పన పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ పీజీ వైద్య విద్య ఇన్ సర్వీస్ కోటా కుదింపునకు వ్యతిరేకిస్తూ పిహెచ్‌సిలో వైద్యసేవలు అందించబోమని తెలిపారు. శుక్రవారం ప్రభుత్వంతో జరిపిన చర్చలు విఫలం కావడంతో పిహెచ్‌సిల వైద్యుల సంఘం పిలుపుమేరకు ఆందోళనలో మరింత తీవ్రతరం చేస్తున్నామన్నారు.

గడ్డివామి దగ్ధం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : ప్రమాదవశాత్తు గడ్డివామి దగ్ధమైన ఘటన శని వారం రాత్రి చోటుచేసుకుంది. ఈ ఘటనలో సుమారు రెండు లక్షల రూపాయలు నష్టం వాటిల్లింది. బాధితుని సమాచారం మేరకు.. మండల కేంద్ర గ్రామమైన తోటపల్లిగూడూరు కొత్తూరు గమళ్లపాలెంకు చెందిన రైతు నక్కల హరికి చెందిన సుమారు 20 ఎకరాల వరి గడ్డివామి ప్రమాదవశాత్తు దగ్ధమైంది. గేదె దిష్టి తీస్తున్న సందర్భంలో ప్రమాదవశాత్తు నిప్పు రవ్వలు ఎగిరి గడ్డివామిపై పడ్డాయి. వెంటనే మంటలు అంటుకున్నాయి. ఈ ఘటనలో సుమారు రెండు లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందనీ రైతు హరి వాపోయాడు. ప్రమాదం సమాచారం అందుకున్న అగ్ని సిబ్బంది ఘటన స్థలికి చేరుకుని మంటలను అర్పింది. గడ్డివామి పూర్తిగా దగ్ధమైంది. వైసిపి నాయకులు మాజీ జెడ్పీటీసీ మన్నెం చిరంజీవి బాధితులను పరామర్శించారు.

'గండికోట'కు సర్వేపల్లి పురస్కారం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : పేద పిల్లల జీవితంలో అక్షరంతోనే వెలుగు వస్తుందని రెండున్నర దశాబ్దాలు పైబడి సులభతరంగా బోధిస్తూ, కృత్యాల ద్వారా ఆసక్తికర బోధనకై కోరిస్తూ, అభ్యుదయ సమాజం కోసం తపిస్తూ సర్వేపల్లి ఆశయ సాధకుడు నిరంతర కృషి చేస్తున్న రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, సాహితీవేత్త గండికోట సుధీర్‌కుమార్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేషనల్ ఎక్సలెన్సీ పురస్కారం అందుకున్నారు. తిరుపతిలో శనివారం జరిగిన యువతేజం ట్రస్ట్, కళా విజన్ ఆధ్వర్యంలో భారతదేశ రాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణన్, వి.వి.గిరి మనవడు జి.సుబ్రహ్మణ్య శర్మ, కుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి కంకణాల రత్తయ్య చేతుల మీదుగా గండికోటకు అందజేసి అభినందించారు. సర్వేపల్లి నేషనల్ ఎక్సలెన్సీ పురస్కారం అందుకున్న గండికోటను ఎంఇఒలు దిలీప్‌కుమార్, రత్నం, ఉపాధ్యాయులు, సాహితీవేత్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. పద్మావతి యూనివర్సిటీ జువాలజీ హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ శిరీష, కళా ట్రస్ట్ చైర్మన్ ఎస్.కె. కరిముల్లా పాల్గొన్నారు.

నవీన్‌కు భారత సేవారత్న అవార్డు

ప్రజాశక్తి-కావలి : బెంగళూరులోని బి.ఆర్. అంబేద్కర్ సముదాయ భవనంలో సోమలరాజు ఫౌండేషన్ వారు నిర్వహించిన కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలలో నిస్వార్థంగా సమాజానికి సేవలు అందిస్తున్న వారిని గుర్తించి అవార్డులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో లైఫ్ లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ నవీన్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు గానూ దుశ్శాలువాతో సత్కరించి సర్టిఫికెట్, భారత 'సేవారత్న' అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా తాటికొండ నవీన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డు ప్రదానం చేసినందుకు సోమలరాజు ఫౌండేషన్ చైర్మన్ శివరాజుకి కృతజ్ఞతలు తెలిపారు.

లక్ష్మానందుకు జాతీయ సేవా అవార్డు

ప్రజాశక్తి-కావలి : కావలి డివిజన్‌లో గత 12 సంవత్సరాలు నుండి విశిష్ట సేవలు అందిస్తున్న ప్రముఖ రక్తదాన చైతన్యకర్త, లైవ్ ఇన్ ఛేంజ్ ఎయిడ్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, కావలి రెడ్‌క్రాస్ శాఖ సర్వ్ కన్వీనర్ బీద లక్ష్మానందకు బెంగళూరులో జరిగిన సోమలరాజు ఫౌండేషన్ అధ్యక్షుడు శివ రాజు, విశిష్ట అతిథులు చేతుల మీదుగా డాక్టర్ బాబా మోక్షగుండం విశ్వేశ్వరయ్య జాతీయ సేవా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డ్ గ్రహీత మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో విశిష్టమైన సేవలు అందిస్తున్న స్వచ్ఛంద సేవకులకు అవార్డు ఇవ్వడం సంతోషం కలిగించిందన్నారు. జాతీయ సేవా పురస్కారం అందుకోవడానికి సేవా కార్యక్రమాల్లో తోడ్పాటు అందించిన వాలంటీర్లకు, సపోర్టర్స్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

మధుకు జాతీయ పురస్కారం

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణానికి చెందిన గ్రామీణ వైద్యులు, ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ చైర్మన్ దామ మధుసూదనరావుకు కర్ణాటక రాష్ట్రం బెంగళూరులోని జక్కూరు వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సముదాయ భవనంలో సోమలరాజు ఫౌండేషన్ 12వ వార్షికోత్సవం సందర్భంగా చైర్మన్ శివరాజు చేతుల మీదుగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జాతీయ పురస్కారం అందుకున్నారు. అవార్డు గ్రహీత దామ మధుసూదనరావు మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో అవార్డుకు తనను ఎంపిక చేసి గౌరవ ప్రదమైన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డుతో సత్కరించిన సోమలరాజు ఫౌండేషన్ చైర్మన్ శివరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

నూతన దంపతులకు 'కాకర్ల' ఆశీర్వాదం

ప్రజాశక్తి-కలిగిరి : మండలంలోని వెంకన్నపాలెం గ్రామానికి చెందిన స్వర్గీయ లలితమ్మ కుమారుడు స్వర్ణ విజయ్ నవ్య వివాహ వేడుకలు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



ముందుగా వెంకన్నపాలెంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు విద్యుత్ సమస్యను ఎంఎల్ఏ దృష్టికి తీసుకురాగా వెంటనే విద్యుత్ ఎఇ ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలని తెలియజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బిజ్జం వెంకట కృష్ణారెడ్డి, భాసం నరసింహ నాయుడు, స్వర్ణ కొండయ్య, పూనల వెంగయ నాయుడు, భీమల తాతయ్య, చే రెడ్డి వెంకటసుబ్బారెడ్డి, కిలారి కొండయ నాయుడు, రొద్ద మహేష్ తదితరులున్నారు.

రూ.30వేలు అందజేత

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం తుఫాన్ నగర్‌లో నాట్య గురువు గంగపట్నం లిఖిత నిర్వహిస్తున్న సంయుక్త నృత్య కళానిలయం అద్దెకు రూ.30 వేలను మాజీ గ్రామసభ సభ్యులు బీద మస్తాన్ రావు వారి బిఎంఆర్ ట్రస్ట్ ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా నాట్య గురువు గంగపట్నం లిఖిత మాట్లాడుతూ తాను నిర్వహిస్తున్న సంయుక్త నృత్య కళా నిలయానికి అవసరమైన అద్దెను చెల్లిస్తామని బి.ఎం.ఆర్. గతంలో హామీ ఇచ్చారని తెలిపారు. దానిలో భాగంగానే నేడు తమ నృత్య కళానిలయానికి రూ.30వేలు విరాళం అందజేశారని తెలిపారు. సంయుక్త నృత్య కళానిలయానికి అవసరమైన బిల్డింగ్‌ను నిర్మించే వరకు అద్దె చెల్లిస్తానని తెలిపిన మంచి ప్రణాళిక బీద మస్తాన్ రావుకు ఋణపడి ఉంటామని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఉపాధ్యాయుల సమస్యల కోసం పరిష్కారం, దేశ శ్రేయస్సు కోసం ఆపస్ పనిచేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ అన్నారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోని సోమశిల సెంటర్ వద్ద ఆపస్ కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘం అభివృద్ధి నెలకిల్లి శ్రీనివాసుల భవనాన్ని సంఘం కోసం ఉచితంగా కేటాయించారన్నారు. ఎపి ఉపాధ్యాయ సంఘం పై ఎనలేని అభిమానంతో కార్యాలయానికి కేటాయించిన నలిశెట్టి శ్రీనివాసులు, జగదీశ్వరరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ ఆచార్యులు, జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, ఇతర రాష్ట్ర, జిల్లా బాధ్యులు అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు పొందిన వెన్నూరు శ్రీనివాసులు రెడ్డి, కలిశెట్టి రవీంద్ర కుమార్, అన్నపురెడ్డి పెద్ద వెంకటరెడ్డి, రాధాకృష్ణలను ఘనంగా సన్మానం చేశారు.

17 నుంచి సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో 17వ తేదీ నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలు జరుగుతాయని ఎంపిడిఒ డి.ఈశ్వరమ్మ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహణకు మండల స్థాయి కమిటీని ఏర్పాటు చేసి 17 పంచాయతీలకు ఇన్‌ఛార్జ్‌లను నియమించామన్నారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి -వరికుంటపాడు : మండలంలోని జి.కొత్తపల్లిలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహం శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా గ్రామంలో లడ్డుకు వేలంపాట నిర్వహించారు. గ్రామస్తులు లడ్డును కైవసం చేసుకునేందుకు పోటీ పడ్డారు. లడ్డును గ్రామానికి చెందిన చల్లకొలను సంధ్యారాణి రూ.25 వేలకు దక్కించుకొని వినాయకుని చేతిలోని లడ్డును దుగ్గిసబోయిన పావని రూ.10వేలకు దక్కించుకుంది. అలాగే కలశం చెంబును దుగ్గిసబోయిన రమ్య 5వేలకు దక్కించుకుంది.

'ఆర్ఎస్ఆర్'లో ఇంజినీర్స్ డే

ప్రజాశక్తి బిట్రగుంట : బోగోలు మండలం కడనూతల గ్రామంలో ఉన్న రామిరెడ్డి సుబ్బరామి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె.రాజారెడ్డి ఆధ్వర్యంలో మోక్షగుండం విశ్వేశ్వరాయ జయంతి పురస్కరించుకొని శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సునీల్ రెడ్డి తెలిపారు. ఉదయగిరి మెట్టప్రాంతంలో సెట్ డివిజన్ ప్రభుత్వ శాఖలో డిప్యూటీ ఇంజనీర్‌గా పనిచేస్తున్న కె.చంద్రమౌళి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సన్మాన గ్రహీత, కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె.రాజారెడ్డి మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య భారతదేశానికి చేసిన సేవలు, వారు కల్పించిన ద్యామ్‌ల గురించి బిటెక్ విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేశామన్నారు. కార్యక్రమంలో ఎఒ ఆర్‌వి రమణారెడ్డి, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు విరాళాలు

ప్రజాశక్తి-అనంతసాగరం : విజయవాడ వరద బాధితుల సహాయార్థం శాంతినికేతన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు శనివారం రూ.1,88,500 విరాళాన్ని ఎంఇఒ కె.ప్రభాకర్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ సగుడు శాంతినికేతన్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ అభినందించారు. కార్యక్రమంలో ప్రభాకర్, భువనేశ్వరి, విద్యార్థులు, ఉపాధ్యాయులున్నారు.

వేడుకలు ప్రారంభం

ప్రజాశక్తి-కావలి : స్థానిక విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం "విశ్వోత్సవ్ 2024" వేడుకల్లో భాగంగా 'రెండవరోజు" సాంకేతిక, సాంస్కృతిక" కార్యక్రమాలను ఎంఎల్ఏ కావ్య క్రిష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశ్వోదయ రిజిస్ట్రార్ దొడ్ల వినయ్‌కుమార్ రెడ్డి, విట్స్ కళాశాల చైర్మన్ దొడ్ల సత్యనారాయణ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ దొడ్ల ప్రత్యూష రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ లిఖిత్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ "వేషయ్య, ఎ.ఒ. కె.రామకృష్ణ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పురప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణంలో విద్యార్థులచే వినూత్న ఆలోచనలతో నిర్వహించబడిన వివిధ రకాలైన స్టాల్స్ వారి సృజనాత్మకతకు అద్దం పడుతూ ఉన్నాయని ఈ స్టాల్స్ ప్రారంభించిన కావలి ఎం.ఎల్.ఎ. క్రిష్ణారెడ్డి విద్యార్థులను అభినందించారు.

ముగిసిన పొగాకు వేలం ప్రక్రియ

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని డిసిపల్లి పొగాకు బోర్డులో 2023-24 పంట కాలానికి సంబంధించి పొగాకు వేలం ప్రక్రియ శనివారం ముగిసిందని వేలం నిర్వహణాధికారి జి.రాజశేఖర్ తెలిపారు. డి.సి.పల్లి పొగాకు వేలం కేంద్రం పరిధిలోని పొగాకు పంట 6.30 మిలియన్ కేజీలు పొగాకు పండిచడానికి బోర్డు అనుంతిచింగా 9.75 మిలియన్ కేజీలు పొగాకును రైతులు పండించారన్నారు. అదనంగా పండించిన పొగాకు పంటకు ఎటువంటి అపరాధ రసుము లేకుండా అమ్మారని తెలిపారు. పొగాకు సరాసరి ధర రూ.261.53తో అమ్మబడిందన్నారు. గత సంవత్సరం పంటకాలం సరాసరి ధర రూ.208.79 గత సంవత్సరం పంటకాలం కంటే ఈ ఏడాది రూ.52.74 ఎక్కువగా లభించిందన్నారు. ఈ పంట కాలంలో పొగాకు వేలం కేంద్రంలో పొగాకు చూర, పండు గుల్ల అమ్మబడిందని, ఈ సంవత్సరం ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా పొగాకు రైతులు పండించిన పొగాకు పంట అమ్ముకొన్నారని, పొగాకు రైతులు సంక్షేమానికి కావాల్సిన అన్ని చర్యలను పొగాకు బోర్డు తీసుకుంటుందని తెలియజేశారు. వచ్చే పంట కాలానికి సంంధించి ఒక బ్యారెన్‌కు 4275 కిలోలు బోర్డు అనుమతించిందని , పొగాకు బోర్డు అనుమతించిన మేరకే పొగాకు పంట పండించాలని, అధికంగా పండిస్తే నష్టాలు వస్తాయని, పొగాకు బ్యారెన్‌లు, భూమి అధిక కౌలుకు తీసుకోవడం వల్ల నష్టాలు వచ్చే ప్రమాదం ఉందని తెలియజేశారు.



కరపత్రాలు ఆవిష్కరణ



ప్రజాశక్తి-ఉదయగిరి : జమాతే ఇస్లామి హింద్ మహిళ విభాగం ఆధ్వర్యంలో శనివారం ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి కరపత్రాలను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన కరపత్రాల పంపిణీ అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ సర్వేలో కమిటీ దృష్టికి వచ్చిన ఆకతాయిల సమస్యలను పోలీసుల వారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించామన్నారు. నైతికతను పెంపొందించడానికి కమిటీ కృషితో పాటు పోలీసు శాఖ వారి సహకారం మరింతగా అందించాలని కోరారు. కార్యక్రమంలో సాదియా, సన, ఆమీరా, వసీమ, అఖ్తర్, రుక్సానా తదితరులున్నారు.

సిఎంకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌ను ఏకీకరణ చేసినందుకు గానూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బుచ్చిరెడ్డిపాలెం ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సిఐ యశోదరాదేవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గతంలోఎక్సైజ్ డిపార్ట్మెంట్‌గా ఉన్న పేరును వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత సెబ్‌గా నామకరణ చేశారని నాలుగు సంవత్సరాలు అదేపేరుతో కొనసాగిందని తెలిపారు.



1438 కేసులు పరిష్కారం

ప్రజాశక్తి-కావలి
కావలి సబ్‌కోర్టు ఆవరణలో శనివారం కావలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 1438 కేసులు పరిష్కారం అయ్యాయని లోక్ అదాలత్ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి శోభ తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో ముఖ్య అతిథిగా హాజరైన ఆమె అధ్యక్షత వహించి మాట్లాడుతూ కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు, ఖర్చు కాలయాపన లేని అంతిమ తీర్పును, అలాగే ఇరు పార్టీల వారు సమన్యాయం పొందవచ్చని ఆమె తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో ఆమెతో పాటు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుధాకర్, అడిషనల్ జ్యుడిషియల్ ఫస్టు క్లాసు మేజిస్ట్రేట్ విక్రమ్‌సింహ కలిసి సివిల్, క్రిమినల్ కేసులు, చెక్‌బౌన్స్ కేసులు అన్ని కలిపి సుమారు 1438 కేసులు పరిష్కారం చేశారు. అలాగే సుమారు రూ.57,91,579 నగదును పరిష్కరించారు. అలాగే బ్యాంకు కేసులు పిఎల్‌సి ద్వారా సుమారు రూ.8లక్షలు రికవరీ చేశామని లోక్ అదాలత్ చైర్మన్ ఎం.శోభ తెలిపారు. కార్యక్రమంలో ఎ.పి.పి. మృదుల, కావలి న్యాయవాద సంఘ ప్రెసిడెంట్ కె.సురేంద్ర రెడ్డి, కారర్యదర్శి. ఎం.జయ ప్రకాష్ న్యాయ వాదులు ఎ.ప్రసాద్ రెడ్డి, జి.మాల్యాద్రి, ఎస్ఎక్స్ కెనడి, పి.వి.శివప్రసాద్ రెడ్డి, కలీంరోజ్దదార్, వై.వెంకటేశ్వర్లు, ప్రసన్నకుమార్, ఐ.సాయి ప్రసాద్, పి.వి.రమణారెడ్డి, యన్.యస్.కిరణ్, జె.శ్రీదేవి, జి.మనోరమ, జూనియర్ న్యాయవాదులు, లోక్ అదాలత్ మెంబర్ మాలకొండారెడ్డి, పోలీసులు, కోర్టు సిబ్బంది, బ్యాంకు వారు, కక్షిదారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శోభ

అధికారులను అడ్డుకున్న స్థానికులు

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని చింతచెట్ల కాలనీ వద్ద ఉన్న రూములను ఖాళీ చేయాలని దేవాదాయ శాఖ అధికారులు నోటీసులు ఇచ్చిన విషయం విధితమే. శనివారం దేవాదాయ శాఖ అధికారులు చింతచెట్ల కాలనీ వద్దకు చేరుకొని కొలతలను వేయడానికి ఆ ప్రాంతాన్ని సందర్శించారు. విషయం తెలుసుకున్న స్థానికులు దేవాదాయ శాఖ అధికారులను అడ్డుకున్నారు. స్థానికులు మాట్లాడుతూ గత మూడు తరాలుగా ఇక్కడ ఉంటున్నామని మమ్మల్ని ఖాళీ చేయమనడం, కొలతలు కొలతలు వేసి ఇబ్బందులు పెట్టవద్దని స్థానికులు దేవాదాయ శాఖ అధికారులను అడ్డుకున్నారు. ఈ విషయం కోర్టులో ఉందని, సమస్య పరిష్కారం అయ్యేవరకూ ఇక్కడికి రావొద్దని స్థానికులు అడ్డుకున్నారు. చేసేదేమీ లేక దేవాదాయ శాఖ అధికారులు వెనుతిరిగి వెళ్లారు.

దున్నపోతు పొడిచి మహిళ మృతి

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని గుడినరవలో దున్నపోతు పొడిచి మట్ల వెంగమ్మ మృతి చెందిన శనివారం ఘటన చోటు చేసుకుంది. కుటుంబీకుల కథనం మేరకు.. ఆమె బర్రెలు కాస్తుండగా ఒక్కసారిగా దున్నపోతు మీద పడి పొడవడంతో ఆమె గొంతులోకి కొమ్ములు గుచ్చుకోవడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే ఆమెను ఉదయగిరి ఆసుపత్రి తరలించి మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. అక్కడ నుంచి వేరే చోటకు తీసుకొని వెళుతుండగా మార్గం మధ్యలో చనిపోయినట్లు తెలిపారు.

ఎస్ఐగా తిరుమలరెడ్డి బాధ్యతలు



ప్రజాశక్తి-కావలి : కావలి రూరల్ ఎస్.ఐ.గా సిహెచ్. తిరుమలరెడ్డి శనివారం విధి నిర్వహణ బాధ్యతలు చేపట్టారు. తిరుమలరెడ్డి కానిస్టేబుల్ దగ్గర నుంచి అంచలంచెలుగా ఎదిగి నేడు ఎస్.ఐ.గా బాధ్యతలు స్వీకరించారు.

మారుతున్న జిల్లా రాజకీయం

ప్రజాశక్తి-నెల్లూరు
రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం.. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో టిడిపి అభ్యర్థులు ఘన విజయం సాధించడంతో ఒక్కసారిగా జిల్లా రాజకీయం నిశ్శబ్ద వాతావరణం చోటు చేసుకుంది. టిడిపి అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తి కావస్తున్న సమయంలో గత ప్రభుత్వ హాయాంలో గెలుపొందిన కార్పొరేటర్లు, పంచాయతీ సర్పంచ్‌లు, ఒకొక్కరుగా టిడిపి కండువా కప్పు కునేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. తమదైన శైలిలో వైసిపి కార్పొరేటర్లు రాష్ట్ర స్థాయి టిడిపి నాయకత్వంతో మంతనాలు జరిపి తమను టిడిపిలో చేర్చుకోవాలంటూ వేడుకున్నారు. వినాయకచవితి వేడుకలు ముగిసిన వెంటనే వైసిపి కార్పొరేటర్లు గ్రూపులు గ్రూపులుగా టిడిపి కండువా కప్పుకొనేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో అమరావతిలో ఉన్న మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణతో మంతనాలు జరిపారు. యుటిఎఫ్ స్వర్ణోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలల్లో జిల్లాలోని యుటిఎఫ్ సంఘంలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో క్రీడా పోటీలల్లో పాల్గొన్నారు. కార్పొరేషన్ కార్యాలయంలో ఐఎఎస్ అధికారి సంతకాన్ని ఫోర్జరీ చేసి కోట్లాధి రూపాయలను ప్లానింగ్ విభాగం నుంచి మాయం చేశారంటూ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ పోలీసుల కళ్లు కప్పి తప్పించుకొని తిరుగుతున్న మేయర్ భర్త జయవర్ధన్ ముందస్తు బెయిల్ కోసం విశ్వవ ప్రయత్నాలు చేసి విఫలం కావడంతో విధిలేని పరిస్థితుల్లో కోర్టులో లొంగిపోయాడు. ఈ వ్యవహారంపై అప్పటి కమిషనర్ పోలీసులకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఈ కేసులో నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న జయవర్ధన్‌ను విచారణ నిమిత్తం పోలీసు కస్టడీ తీసుకొనేందుకు అనుమతించాలని పోలీసులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. న్యాయస్థానం ఉత్తర్వుల మేరకు పోలీసు విచారణ నిమిత్తం జయవర్ధన్‌ను దర్గామిట్ట పోలీసులకు అప్పగించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో పోలీసులు జయవర్ధన్‌ను కేంద్ర కారాగారం నుంచి దర్గామిట్ట పోలీసు స్టేషన్‌కు విచారణ నిమిత్తం భారీ బందోబస్తు నడుమ తీసుకొచ్చారు. పోలీసు విచారణలో అసలు విషయం బయటకు వస్తోందో.. తమ పేర్లు ఎక్కడ బయట పడతాయో అన్న భయంతో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసిపి కార్పొరేటర్లు తీవ్ర భాయందోళనలకు గురవుతున్నారు.

వీక్షణం

ఓియర్ కామ్రేడ్..
సీతారాం ఏచూరి..

ఎర్రజెండా తన గురించి తాను రాసిన నిఖార్సైన దస్తూరి
విప్లవాల శంఖారావం మూగబోయింది..
ఉద్యమాల ఘంటారావం సెలవంటూ నిష్క్రమించింది..
తెలుగు వాడి గొంతుక ఆ ఢిల్లీ వీధులకు చేర్చిన ఘనుడా..
వామపక్ష భావజాలాన్ని భావితరాలకు అందించిన చిరస్మరణీయుడా..
ఉద్యమాలకు వెలుగు దివిటీలా నిలబడ్డావు..
విప్లవాలను అణచే వారి గుండెల్లో కవాతువయ్యావు.
యువకుడిగా ఆనాడే ఢిల్లీ విశ్వవిద్యాలయ గొంతుకయ్యావు..
నిద్రాణమైన విద్యార్థి ఉద్యమాలను ఉదయింపజేసిన సూర్యుడయ్యావు..
ఫిడేల్ క్యాస్ట్రో అడుగుజాడల్లో నడిచిన హ్యూమనిస్ట్ నువ్వు..
జ్యోతి బసు ఆదర్శ భావాలకు సాక్షిగా నిలిచిన సోషలిస్టు నువ్వు..
వెలికి రాని వార్తలను జనం ముందు నినదించిన నిఖార్సైన జర్నలిస్టు నువ్వు..
మనిషి యంత్రం కాదని, కార్మికులూ మానవులేనని నినదించి
నిగ్గదీసిన కరడుగట్టిన కమ్యూనిస్టు నువ్వు..
డియర్ కామ్రేడ్,
ఇక భూమి నీ ఊపిరిలోని వెచ్చదనం చవి చూడలేకపోవచ్చు..
ఇక విశ్వం నీ మాటలను ప్రతిధ్వనించకపోవచ్చు..
కానీ నువ్వు దేహంగా నిష్క్రమించి
ఓ సిద్ధాంతంగా పుట్టావు..
సీతారాం ఏచూరి ఇక వ్యక్తి కాదు..
ఎర్ర జెండా నీడలో నినదించడానికి వందల వేల మందికి స్ఫూర్తి.


ఎస్‌కె.జునేద్ అహమద్
పంచాయతీ కార్యదర్శి
కొత్తపల్లి గ్రామం.

ఆలయంలోకి రానివ్వడం లేదని ఫిర్యాదు

ప్రజాశక్తి-కావలి : ఎస్‌సి, ఎస్‌టి కాలనీలో ఆలయం కడుతూ తమను రానివ్వకపోవడం అన్యాయమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. ఈ మేరకు పట్టణంలోని ఆర్‌డిఒ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఆర్‌డిఒ వి.కె. శీనానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ కావలి రూరల్ మండలం సిరిపురం, నారాయణపురం మధ్య ఎస్‌సి కాలనీల పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో శ్రీకృష్ణ దేవాలయాన్ని కడుతూ దళితులను, గిరిజనులను దేవాలయాల్లోకి రానివ్వం, నిర్మాణంలో భాగస్వామ్యం చేయమని యాదవ కులస్థులు తెగేసి చెప్పడం అన్యాయమన్నారు. ఎస్‌సి కాలనీలో 150 ఇళ్లు, గిరిజనులు 100 ఇళ్ల మధ్య ఉన్న ప్రభుత్వ స్థలంలో శ్రీకృష్ణదేవాలయం కట్టడం సంతోషమైనా.. కాలనీ వాసులను రానివ్వం అని, భాగస్వామ్యం లేదని చెప్పడం అన్యాయమన్నారు. కాబట్టి ప్రభుత్వ స్థలంలో కాలనీ పక్కన ఆలయాన్ని నిర్మించి తమను రానివ్వం అంటే ఎట్టి పరిస్థితుల్లో సహించమని దేవాలయానికి చందాలు అందరం కలిసి వేస్తామని చెప్పినా తీసుకోవడం లేదన్నారు. ఈ విషయమై ఆర్‌డిఒ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వ భూమిలో ఆలయం నిర్మించే సమయంలో తగా దాలు పడితే అనుమతులు ఇవ్వమని తెలిపార న్నారు. కార్యక్రమంలో పాలకిర్తి వెంకట రావు, రమేష్, ఆలూరి బ్రహ్మయ్య, రమేష్, తిరుపతయ్య, అనేక మంది దళితులు, గిరిజనులు పాల్గొన్నారు.